## భూ ఆరోగ్య కార్డు పథకం : స్వస్థ్ ధరా, ఖేత్‌హరా.

భూ ఆరోగ్య నిర్వహణకు (భూసార నిర్వహణకు) వేయవలసిన ఎరువులు, రసాయనిక ఎరువులు మోతాదుల విషయాలలో రైతులకు సలహా ఇవ్వటానికి కేంద్ర ప్రభుత్వం భూ ఆరోగ్య కార్డు పథకాన్ని (SHC) ఉచితంగా రైతులదంరికీ ప్రవేశపెట్టింది. దీని ద్వారా 12 ప్రమాణాల ప్రకారం సూక్ష్మ, స్థూల పోషకాలతో సహా భూసార పరిస్థితి రైతులకు తెలియజేస్తుంది.

## ప్రధాన మంత్రి కృషి సించయీ యోజన

అన్ని పొలాలకు సమర్థంగా, తగినన్ని నీళ్ళు అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కృషి సించయీ యోజన ను ప్రవేశపెట్టించి ఈ పథకం కింద నీటివనరు నుంచి పొలం స్థాయి వరకు పరిష్కారాన్ని ప్రభుత్వం సూక్ష్మ నీటి పారుదల విధానాన్ని అమలు చేస్తూ బిందు సేద్యం (నీటిని వెదజల్లడం) ద్వారా పంటలకు నీరందిస్తోంది.

## ఇనామ్ (ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రి కల్చర్ మార్కెట్ )

దేశ వ్యాప్తంగా పంటలను రైతులు వీలైనంత ఉత్తమధరలకు అమ్మేలా ప్రభుత్వం ఒక ఎలక్ట్రానిక్ మార్కెటింగ్ వేదికను ప్రవేశపెట్టింది. 2018 మార్చి నాటికి దేశవ్యాప్తంగా 585 క్రమబద్ధీకరించిన మండీలను ఈ వేదికకు అనుసంధానం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.


వ్యవసాయం, సహకారం & రైతు సంక్షేమశాఖ
వ్యవసాయం & రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ
భారత ప్రభుత్వం
కృషి భవన్, రాజేంద్ర ప్రసాద్ రోడ్, న్యూఢిల్లీ - 110001
www.agri-insurance.gov.in




శ్రీ నరేంద్రమోదీ
మాన్యశ్రీ భారత ప్రధానమంత్రి

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన


వ్యవసాయం, సహకారం & రైతు సంక్షేమశాఖ
వ్యవసాయం & రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ
భారత ప్రభుత్వం


**కిసాన్ కాల్ సెంటర్ : 1800 180 1551**

కష్టం మీది - భద్రత ప్రభుత్వానిది

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై)

## ప్రధానమంత్రి పంటల బీమా యోజన)

**1.వర్తించే చివరి తేది** : ఖరీఫ్ పంటలు - 31 జూలై
రబీ పంటలు - 31 డిసెంబర్

**2. ఏయే పంటలకు వర్తిస్తుంది :** సీజన్‌లో సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసిన అన్ని పంటలు

**3. చెల్లించవలసిన బీమా వాయిదా మొత్తం :**

**ఖరీఫ్ :** ఆహారపంటలు & నూనె గింజలు గరిష్ఠంగా బీమా మొత్తంలో 2%
వార్షిక వాణిజ్య / ఉద్యాన పంటలు బీమా మొత్తంలో గరిష్ఠంగా 5%

**రబీ :** ఆహారపంటలు & నూనెగింజలు బీమా మొత్తంలో గరిష్ఠంగా 1.5%
వార్షిక వాణిజ్య / ఉద్యానపంటలు బీమా మొత్తంలో గరిష్ఠంగా 5%

**4. హెక్టారుకి బీమా మొత్తం** : జిల్లాస్థాయి టెక్నికల్ కమిటీ (డి.ఎల్.టిసి) పంటల వారీగా నిర్ణయించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్

**5. బీమా ఎలా పొందాలి :**

ఎ. **రుణాలు తీసుకున్న రైతులు** - వర్తింపు కాలవ్యవధిలోపు బ్యాంకు శాఖలను /పి.ఎ.సి.యస్ లను సంప్రదించవలెను.

బి. **రుణాలు తీసుకోని రైతులు** - బ్యాంకు శాఖలను సంప్రదించడం, బీమాకంపెనీ అధీకృత ఏజెంట్లు & బ్రోకర్లను కలవడం లేదా నేరుగా బీమా కంపెనీకి వెళ్ళడం.

**6. వర్తింపుకు అవసరమైనవి :**

ఎ. **రుణాలు తీసుకున్న రైతులు** - నోటిఫైచేసిన పంటలకు మంజూరైన రుణపరిమితి.

బి. **రుణాలు తీసుకోని రైతులు** - ఒక బ్యాంకు ఖాతా, భూమి ఉందని రుజువు చూపేపత్రాలు / కౌలు ఒప్పందం, పంటవేసినట్లుగా ధృవపత్రం / రైతు ఇచ్చే ప్రమాణపత్రం (డిక్లరేషన్)

**7. నష్టం వచ్చినపుడు పరిహారం కోరే విధానం :**

ఎ. బహుళవ్యాప్త నష్టాలు అంటే పంట దిగుబడి తగ్గటం, విత్తనాలు నాటలేకపోవడం మొ॥నవి - ఫిర్యాదు నమోదు చేయనవసరం లేదు. ఈ విధానం దానంతటదే పనిచేస్తుంది. పరిహారాలు (క్లెయింలు) ఉంటే రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన దిగుబడి డేటాప్రకారం బ్యాంకు ఖాతాలో రావాల్సిన మొత్తాలు జమ చేయడం జరుగుతుంది

బి. వడగళ్ళవాన, కొండ చరియలు విరిగి పడడం & పంట పోవడం, తుఫాను, తుఫాను వర్షాలు, అకాలంలో వచ్చిన వర్షాల వల్ల పంటకు నష్టం వాటిల్లడం. నష్టం జరిగిన 48 గంటలలోగా సంబంధిత బ్యాంకుశాఖ / స్థానిక రెవెన్యూ లేదా వ్యవసాయ కార్యాలయం / బీమా కంపెనీకి లేఖ, ఫోను లేదా టోల్‌ఫ్రీ నెంబరు ద్వారా సమాచారం ఇవ్వాలి.

## పిఎంఎఫ్‌బివై గురించి ఏ సమాచారం కావాలన్నా రైతులు కింది వారిని సంప్రదించవచ్చు

1. తిరుగు రశీదులో ఉన్న వివరాల ప్రకారం బీమా కంపెనీ కార్యాలయం లేదా కంపెనీ టోల్‌ఫ్రీ నెంబరులో సంప్రదించడం.
2. బ్యాంకు శాఖ / పి.ఎ.సి.యస్ లు.
3. జిల్లా వ్యవసాయ కార్యాలయం.
4. భారత ప్రభుత్వ పంటల బీమా పోర్టల్.
5. బీమా కంపెనీ అధీకృత ఏజెంట్లు / దళారులు.

## పథకంలోని ముఖ్యమైన అంశాలు :

1. బీమా యూనిట్ (సాధారణంగా గ్రామ పంచాయితి)లో నష్టపోయిన బీమా చేసిన పంటకు సమగ్ర బీమా కల్పిస్తుంది.
2. బీమా యూనిట్ (సాధారణంగా గ్రామ పంచాయితి)లో పంట నాట్లు వేయలేకపోయిన లేదా 75 శాతం వరకు మొలకలు రాకపోయినా ఈ పథకం రక్షణ కల్పిస్తుంది.
3. వడగళ్ళవాన, కొండచరియలు విరిగిపడడం, ముంపువల్ల కలిగే నష్టాలకు పొలానికి విడిగా అంచనావేసి నష్టాన్ని నిర్ణయించడం.
4. కోతల తర్వాత 14 రోజుల వరకు తుఫాను, తుఫాను వర్షాలు, అకాల వర్షాలు వల్ల పంట నష్టపోతే విడివిడిగా ఒక్కో పొలంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లిస్తారు.
5. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసిన ఆహార & నూనె గింజల పంటలు, వార్షిక వాణిజ్య / ఉద్యానపంటలకు ఈ పథకం వర్తిస్తుంది.
6. నోటిఫై చేసి పంటలకు మంజూరైన ఋణ పరిమితి (KCC) లేదా అప్పు పొందిన వ్యవసాయ రైతులకు ఈ పథకం తప్పనిసరి.
7. ఋణాలు తీసుకోని రైతులకు బీమా చేసిన పంటలలో బీమా ఉన్నవారు ఈ పథకంలో చేరడం / చేరకపోవడం వారి ఇష్టం పై ఆధారపడి ఉంటుంది.
8. సంబంధిత సీజన్లో అన్ని పంటలకు రైతు నామమాత్ర బీమా వాయిదా గరిష్ఠంగా 2%, 1.5% లేదా 5% చెల్లించాలి. "ఒక సీజన్ - ఒకే రేటు."